


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 131 బుధవారం 14-05-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 7 | వెల : 5 రూ/..

## ఆపరేషన్ సిందూర్..
# పాక్‌కు లక్ష్మణ రేఖ

**'భారత్ మాతాకీ జై'.. శత్రువుల వెన్నులో వణుకు పుట్టించింది**

**వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నా**

**త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టికరిపించాయి**

**అణు బెదిరింపులనూ అపహాస్యం చేశాయి**

**మరోసారి పాక్ దాడికి యత్నిస్తే వినాశనమే!**



**అదంపూర్, మే 13:** భారత్ మాతా కీ జై.. అనే నినాదం శత్రువుల చెవుల్లోనూ మార్మోగిందని, వారి వెన్నులో వణుకు పుట్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు స్పష్టమైన 'లక్ష్మణ రేఖ'ను గీశామన్నారు. "భారతదేశం తన భద్రతా దళాలకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది. మన దేశం కోసం వారు చేస్తున్న త్యాగాలు ఎనలేనివి" అని పేర్కొన్నారు. మంగళవారం మోదీ పంజాబ్‌లోని అదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. ఇది భారత్‌లోని రెండో అతిపెద్ద ఎయిర్‌బేస్. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పాకిస్థాన్ బలగాలు లక్ష్యంగా చేసుకోవాలని యత్నించిన వాటిలో అదంపూర్ వైమానిక స్థావరం కూడా ఉండడం గమనార్హం. అంతేకాదు.. తాము ఈ స్థావరాన్ని ధ్వంసం చేశామని, ఎస్400 రక్షణ వ్యవస్థను కూడా నాశనం చేశామని పాక్ అబద్ధాలు ప్రచారం చేస్తోంది. ఈ నేపథ్యంలో పాక్ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలోని అదంపూర్ వైమానిక స్థావరానికి ప్రధాని మోదీ వెళ్లి, భద్రతా బలగాలతో మాట్లాడడం విశేషం. 'భారత్ మాతా కీ జై' అంటూ మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన బలగాలు చూపిన శక్తిసామర్థ్యాలను ఎంత ప్రశంసించినా తక్కువే. అణు బెదిరింపులను కూడా అపహాస్యం చేశాయి. భారతదేశ శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రం లోనూ భారత్ మాతా కీ జై నినాదం చేశాం. ఆకాశంనుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ గడ్డపై నుంచి వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నా. మీ పరాక్ర మంతో ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగు తోంది. ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం, విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం. మీరు చరిత్ర సృష్టించారు. నేను మీ ఆశీస్సుల కోసం వచ్చా"అని మోదీ ఉద్వేగంగా చెప్పారు.

**భారత్‌పై కుట్రలు చేస్తే.. విధ్వంసమే**

"మన త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టికరిపించాయి. భారత్‌పై పన్నాగాలు పన్నితే తమ విధ్వంసాన్ని కొనితెచ్చుకోవడమేనని ఉగ్రగురువులు గ్రహించారు. మన సైనిక శక్తి పాక్‌కు నిద్రపట్టనివ్వడం లేదు. ఆపరేషన్ సిందూర్ విషయంలో మానవ వనరుల శక్తి, యంత్రాలు, త్రివిధ దళాల మధ్య సమన్వయం అద్భుతం. మనం ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుంటే.. పాక్ వాటిని కాపాడేందుకు పౌర విమానాలను పణంగా పెట్టింది. అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టివేసింది. అలాంటి పరిస్థితుల్లో దాడులు ఎంత కష్టమో నాకు తెలుసు. కానీ, మీరు అత్యంత కచ్చితంగా, పౌర విమానాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా.. కేవలం ఉగ్ర శిబిరాలపైనే అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశారు. మీరు చేసిన అద్భుతాన్ని చూసి నేను గర్వపడుతున్నా. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది. కానీ, దాడి జరిగితే శత్రువును తుదముట్టిస్తుంది. మరోసారి దాడికి ప్రయత్నిస్తే వినాశనమే" అని మోదీ హెచ్చరించారు.

## రికార్డు స్థాయిలో
# ధాన్యం కొనుగోళ్లు...

**ఇప్పటికే 43 లక్షల టన్నుల ధాన్యం సేకరణ: మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్, మే 13:** రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 43 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్ (2024-25)లో ధాన్యం కొనుగోలు గణనీయంగా పెరిగిందని వివరించారు. ? ఈ మేరకు మంత్రి మంగళవారం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2024-25 రబీ సీజన్‌లో మే 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ చరిత్రాత్మక రికార్డును సృష్టించిందని తెలిపారు. వానాకాలం సీజన్‌లో 153.5లక్షల టన్నులు, ప్రస్తుత యాసంగిలో 127 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయిందని తెలిపారు. ఇది తెలంగాణ చరిత్రలోనే కాకుండా, దేశంలో అరుదైన విజయంగా నిలిచిందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ప్రతి రోజూ అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అసత్యాలు చెప్పడం మానుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచి, వారి శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి, ధాన్యం కొనుగోలు, ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన నేపథ్యంలో.. ఈ విజయం రాష్ట్ర వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరిని ఇస్తుందని ఉత్తమ్ పేర్కొన్నారు.

## కేసీఆర్ నిర్ణయానికి
# కట్టుబడతా..

**పార్టీలో విభేదాల్లేవు:హరీశ్‌రావు**

**బీఆర్ఎస్ నాయకత్వ బాధ్యతలు.. కేటీఆర్‌కు అప్పగిస్తే స్వాగతిస్తా**

**అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు:హరీశ్‌రావు**



**హైదరాబాద్, మే 13:** బీఆర్ఎసలో ఎలాంటి విభేదాలు లేవని, అంతా సోషల్ మీడియా ద్వారా కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారమని ఆ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పార్టీ నాయకత్వ బాధ్యతలను కేటీఆర్‌కు అప్పగిస్తే.. స్వాగతించి సహకరిస్తానని చెప్పారు. తమ అధినేత కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా.. శిరసావహిస్తానని, తాను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తనని స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణభవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తనపై వస్తున్న తప్పుడు ప్రచారాలను ఇప్పటికే ఖండించానని, సోషల్ మీడియా దుష్ప్రచారాలపై స్వయంగా డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. తాను పార్టీ మారతాననే చిల్లర ప్రచారాన్ని ఇప్పటికైనా ఆపాలని హెచ్చరించారు. ఇక సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రతిపక్షంపై బురద చల్లబోయి తానే గోతిలో పడ్డారని ఎద్దేవా చేశారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

**యువ వికాసం ఎంపికలకు అది వర్తించదు: భట్టి**



**ఇల్లెందు, మే 13:** రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగులకు వరంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి అమలు చేస్తామని తెలిపారు. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోర్ చూస్తారని కొన్ని సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం జరుగుతోందన్నారు. ఈ ప్రచారాలను నిరుద్యోగులు నమ్మవద్దని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్, ట్రాక్ రికార్డు, రికవరీ లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకోరని స్పష్టం చేశారు. గతంలో ఎస్సీ, బీసీ, ఐటీడీఏ తదితర సంస్థల రుణాలు పొందిన వారు ఉన్నారని, రాజీవ్ యువ వికాసంలో కొత్త వారికి అవకాశం లభించాల్సి ఉందని భట్టి వెల్లడించారు.

## మానుకోట ప్రభుత్వ భూముల లూటీకి సహకరించిన
# "ఎమ్మార్వో లు విజయ్ కుమార్, రంజిత్, నాగ భవాని అవినీతి, లంచాలు" వెలికి తీయాలి

**లైన్ క్లియర్ చేసింది రిజిస్ట్రార్ హెచ్ రవి**

**వ్యవస్థీకృత నేరాల్లో భాగంగా భూకబ్జాలకు పాల్పడిన భూకబ్జాదారులు,**

**మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ మంత్రి అనుచరుల పేరున పట్టే దారు పాస్ పుస్తకాల జారీ**

**కబ్జాకు గురైన భూములు 287, 551,చెరువులు, కుంటలు బై నెంబర్లతో భూ రికార్డులు మార్చారు**

**ఎ-ఏసీబీ,ఇడి సీబీసి ఐడి విచారణ చేయించాలి, మానుకోట అధికారుల అవినీతి, లంచాల గుట్టు రట్టు కావాలి**

**మట్టూరి నాగేశ్వర్ రావు సీనియర్ జర్నలిస్ట్, మహబూబాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్**




"తొలి సమయం, ప్రాధాన ప్రతినిధి

మహబూబాబాద్ మే13: మానుకోట ప్రభుత్వ భూములు, గత 10ఏళ్ల బిఆర్ఎస్ పాలన లో ముగ్గురు రెవిన్యూ అధికారులు విజయ్ కుమార్,రంజిత్, నాగ భవాని. గత రిజిస్ట్రార్ హెచ్ రవి దిశా నిర్దేశ్యం లో మానుకోట ప్రభుత్వ భూములను మాజీ ఎమ్మెల్యే,మాజీఎంపీ,మాజీ మంత్రి వారి అనుచరుల పేరిట ప్రభుత్వ భూములు 287,551 సర్వే నంబర్ లకు బై నెంబర్లను వేసి, రెవెన్యూ రికార్డులను మార్చేసి, కబ్జా దారులకు సహకరించారని, కోట్ల అవినీతికి పాల్పడ్డారని వారిపై ఎసిబి, ఇడి, సీబీసి ఐడి చే విచారణ చేపించి అవినీతి లంచాల గుట్టు రట్టు చేపించాలని, జిల్లా కలెక్టర్ కు సీనియర్ జర్నలిస్ట్, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్టూరి నాగేశ్వరావు కంప్లైంట్ చేశారు,ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి"

# హైదరాబాద్ ఆతిథ్యం అదుర్స్

**అందాల భామలకు చౌమహల్లా ప్యాలెస్‌లో ప్రభుత్వ విందు**

**మిస్‌వరల్డ్ పోటీదారులను మైమరిపించిన తెలంగాణ రుచులు**

**కుటుంబసమేతంగా విచ్చేసిన సీఎం రేవంత్**

**హాజరైన మంత్రులు, సినీ నటుడు నాగార్జున**



**హైదరాబాద్, మే 13:** మిస్ వరల్డ్ -2025 పోటీదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందులో ఘుమఘుమలాడే హైదరాబాద్ ప్రత్యేక వంటకాలను ఆరగించిన వివిధ దేశాల సుందరీమణులు, ప్రతినిధులు.. హైదరాబాద్ ఆతిథ్యం అదుర్స్ అన్నారు. హైదరాబాద్ ఆతిథ్యం, తెలంగాణ ప్రజల ఆదరణ తమను మైమరిపించిందని, ఈ పర్యటనను జీవితాంతం గుర్తు పెట్టుకుంటామని పలువురు పేర్కొన్నారు. ఇక, 'తెలంగాణ.. జరూర్ ఆనా' నినాదాన్ని తమ దేశంలో వినిపిస్తామని చెప్పారు. మిస్‌వరల్డ్ పోటీదారులకు, ఆయా దేశాల ప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. హైదరాబాద్‌లోని చౌమహల్లా ప్యాలెసలో మంగళవారం సాయంత్రం స్వాగత విందు ఏర్పాటు చేసింది. చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ అనంతరం మిస్‌వరల్డ్ ప్రతినిధులు షాపింగ్ ముగించుకుని సమీపంలోని చౌమహల్లా ప్యాలెసకు చేరుకున్నారు. వారందరికీ ప్యాలెస్ ప్రధాన ద్వారం వద్ద షెహనాయ్ సంగీతంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్యాలెసలో హైదరాబాద్‌తో పాటు చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్ తదితర చారిత్రాత్మక నిర్మాణాలు, కట్టడాలపై మిస్‌వరల్డ్ పోటీదారులకు వీడియో ప్రజంటేషన్ ఏర్పాటు చేశారు. నిజాం హయాంలో వినియోగించిన గద్దె ఇతర రాజ సంహాసనం, నిజాం పాలకులు వినియోగించిన వస్తు సామగ్రిని ప్యాలెసలోని దర్బార్ హాల్‌లో ఉంచగా వాటిని అందాల భామలు పరిశీలించారు. 300 ఏళ్ల క్రితం అప్పటి హైదరాబాద్ అస్ఫజాహి పాలకులు నిర్మించిన నాలుగు ప్యాలె స్‌ల చరిత్ర (చౌమహల్లా) ప్రాశస్త్యాన్ని పర్యాటక శాఖ గైడ్లు వారికి వివరించారు. నిజాం పాలకులు, వారి కుటుంబసభ్యుల ఫొటోలను మిస్ వరల్డ్ పోటీదారులు, ప్రతినిధులు ఆసక్తిగా తిలకించారు. చౌమహల్లా ప్యాలెస్ అద్భుతమని ఈ సందర్భంగా పలువురు పోటీదారులు పేర్కొన్నారు. ఇక, చౌమహల్లా ప్యాలెసలో జరిగిన ఈ విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా హాజరయ్యారు. అలాగే, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ కూడా విందులో పాల్గొన్నారు. వీరితో పాటు ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున, సినీ నిర్మాతలు అల్లు అరవింద్, సురేశ్ బాబు, మిస్ వరల్డ్ క్రిస్టినా ప్రైజ్కోవా, వివిధ దేశాల రాయబారులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో హిందూ, ముస్లిం సామరస్యత తనకు బాగా నచ్చిందని నమీబియా ప్రతినిధి పేర్కొన్నారు. ఇక, మిస్‌వరల్డ్ పోటీకి ఆతిథ్యం ఇవ్వడం వల్ల హైదరాబాద్ ప్రపంచ పటంలో నిలుస్తుందని నాగార్జున అన్నారు. ప లువురు పోటీదారులతో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని చౌమహల్లా ప్యాలెస్ దశాబ్దాల తర్వాత మంగళవారం కళకళలాడింది. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన తర్వాత ప్రాభవం కోల్పోయిన చౌమహల్లా ప్యాలెస్.. మళ్లీ ఇన్నాళ్లకు మిస్ వరల్డ్ పోటీల వల్ల సందడిగా కనిపించింది.

## చెంచులకు సర్కారు
# తీపి కబురు

**రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల ఇందిరమ్మ ఇళ్లు: పొంగులేటి**



**హైదరాబాద్, మే 13:** ఆదిమ గిరిజన తెగల్లో అతి బలహీన వర్గం చెంచులు. సంచార జీవనం సాగిస్తూ తరతరాలుగా సొంతింటికి నోచుకోని చెంచులకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీపి కబురందించనున్నది. రాష్ట్రంలోని పదివేల మంది చెంచులకు తమ ప్రభుత్వం సొంతింటి కల సాకారం చేయనున్నదని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 4 సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల(ఐటీడీఏ) పరిధిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి 10 వేల చెంచు కుటుంబాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తీరును మంగళవారం సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు మేరకు గిరిజన ప్రాంతాల్లోని చెంచులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. అడవుల్లో చిన్నచిన్న గుడిసెలు తప్ప చెంచులకు పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకందని విషయమన్నారు. అటవీ ప్రాంతాల్ని వదలి వారు బతక లేరని అందుకే వారు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిం దని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ ఏడాది ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే.. ఐటీడీఏ పరిధిలోని గిరిజన అసెంబ్లీ సెగ్మెంట్లకు అదనంగా 500-700 ఇళ్లు కేటాయించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చిందన్న మంత్రి పొంగులేటి.. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 20 శాతం ఇళ్లు బఫర్ కింద చేపట్టామన్నారు. పట్టణాలు, ప్రత్యేకించి జీహెచ్ఎంసీ పరిదిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

# సీతారామ నీళ్ల మళ్లింపుతో ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు తీరని ద్రోహం

## గోదావరి జల సాధన సమితి చైర్మన్ విశ్వ - తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వినతి పత్రం



**తొలి సమయం మహబూబాబాద్ మే 13:** ఏజెన్సీ గిరిజన ప్రాంతాల త్రాగు సాగునీటి అవసరాల కోసం ఏర్పాటుచేసిన సీతారామ ప్రాజెక్ట్ కొందరి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం దారి మళ్ళించడంతో ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు తీరని ద్రోహం జరుగుతుందని గోదావరి జలసాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గంధం పల్లిలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాలైన ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు గోదావరి జలాలను సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగు, సాగు నీళ్ళు ఇవ్వాలని, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రీడిజైన్ లో జరిగిన అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణకు ఆదేశించాలని వినతి పత్రం ద్వారా కోరినట్లు విశ్వ తెలిపారుఫిబ్రవరి 16, 2016లో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు టేకులపల్లి మండలం రోళ్ళ పాడు వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ.7,926 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపన చేశారని వారు అన్నారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజక వర్గాలలోని 24 మండలాల ప్రజలకు త్రాగు సాగు నీళ్ళు అందించడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం కాగా 2018 సం.లో ఈ ప్రాజెక్ట్ ను రీడిజైన్ చేస్తూ గత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయాన్ని 13,243 కోట్ల రూపాయలకు, ప్రస్తుతం ప్రభుత్వం రూ. 19,800 కోట్ల రూపాయలకు పెంచుతూ నాగార్జున సాగర్ ఆయకట్టుగా వున్న పాలేరు, ఖమ్మం వైరా వేంసూరు కల్లూరు సత్తుపల్లి ప్రాంతాలకు ఈ ప్రాజెక్ట్ నీళ్ళను మళ్లిస్తూ, రోళ్ళ పాడును రద్దు చేసి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు నీళ్ళు రాకుండా కుట్ర చేశారని విశ్వ విశ్వ తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఈ తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగి స్తూందని ఆయన విమర్శించారు. ఈ నీళ్లలో ఇల్లందు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గాల వాటా ఎంతో తేల్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ 2016 ప్రతిపాదిత నమూనా DPR ను, 2018 ప్రతిపాదిత నమూనా (DPR) ను ప్రభుత్వం బహిర్గతం చేయాలని, సాగు త్రాగునీరు లేక ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజలు, మహబూ బాబాద్ డోర్నకల్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని, ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ఇక్కడ కాదని నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలకు నీళ్లను తరలించడం, స్థిరికరించడం, రెండో పంటకు నీళ్లను తరలించుకపోవడం కుట్రపూరిత చర్య ఆయన అన్నారు. 2016లో ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టుకు ఆ తర్వాత నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు ఏ మాత్రం పొంతన లేదనీ, రోళ్ళపాడు/సీతారామ ప్రాజెక్టును రద్దుచేసి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలకు తీరని అన్యాయం చేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ లో భారీ అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, మొదట ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాకు పూర్తి విరుద్ధంగా రీడిజైన్ చేసి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం అన్యాయమని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మంత్రిగా వుండి ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామా ప్రాజెక్ట్ రీడిజైన్ లో జరిగిన అవినీతి, అక్రమాలకు సంబంధించి పూర్తి బాధ్యత వహించాలి విశ్వ డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిజానిజాలు నెగ్గ తేల్చి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు గోదావరి నీళ్లను సాగు త్రాగు నీరుగా అందించాలని ప్రభుత్వాన్ని విశ్వ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి జల సాధన సమితి కన్వీనర్ పానుగంటి రాధాకృష్ణ గోదావరి జల సాధన సమితి నాయకులు మాలోత్ సక్రు, కత్తి సత్యం, గిన్నారపు మురళి తారకరామారావు, కందునూరీ ఈశ్వర్ లింగం, ధనియాకుల రామారావు, ఎస్కే యాకూబ్ పాషా, సయ్యద్ షర్ఫుద్దిన్, ఏసుమల్ల రాజశేఖర్, నక్క శివకృష్ణ, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, కొనకంచి రామకృష్ణ, గూగుల్ శ్రీను, ఈరియా, వస్య తదితరులు పాల్గొన్నారు

# ఇల్లందు ఏరియాలో విస్తృతంగా పర్యటించిన సింగరేణి సంస్థ

## సీఎండి-ఎన్.బలరామ్ ఐ.ఆర్.యస్ మరియు సంస్థ డైరెక్టర్లు

**తొలిసమయం, ఇల్లందు.మే, 13.** ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ( ప్రభుత్వ రంగ సంస్థ) ప్రజా సంబంధాల విభాగం, జిఎం కార్యాలయం ఇల్లందు ఏరియా ఇల్లందు ఏరియాలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఐఆర్ఎస్ ఈరోజు విస్తృతంగా పర్యటించారు. వారితో పాటు సంస్థ డైరెక్టర్ (ఈ %డ% ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (పిపి మరియు పా) కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్ వి సూర్యనారాయణ, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా వారు కోయగూడెం ఓ.సి. వ్యూ పాయింట్ వద్ద బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ తదితర అంశాల పై అధికారులతో సమీక్షించారు. తరువాత, జీఎం కార్యాలయములో అన్ని విభాగ అధిపతులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి, నూతన జెకే కోల్ మైన్ ఉపరితల గని వద్ద పని ప్రదేశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల పురోగతి పై ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా చెర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రణాళికా బద్ధంగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, బొగ్గు ఉత్పత్తితో నాణ్యతకు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా యస్ ఓ టూ జి.యం రామస్వామి, ప్రాజెక్ట్ ఆఫీసర్, కృష్ణ మోహన్ రావు, డి.జి.యం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం సివిల్ రవి కుమార్, సూపరింటెండింగ్ సర్వే అధికారి రమా మూర్తి, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఇల్లందు ఏరియా సమస్యలు పరిష్కరించాలీ

## నూతన జేకెఓసి బొగ్గు తీసేపనులు సింగరేణి చేపట్టాలని చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలరాం నాయకి వినతిపత్రం అందజేశిన బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్

**తొలిసమయం, ఇల్లందు.మే, 13.** ఇల్లందు: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం తరుపున మంగళవారం నాడు ఇల్లందు పర్యటనకు విచ్చేసిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలరాం నాయక్ ఇల్లందు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సుదీర్ఘ 134 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇల్లందు నేడు రెండు ఓపెన్ కాస్ట్ లకు పరిమితమై కార్మికులు విధులను నిర్వహిస్తున్నారు నేడు జెకె 5 ఓపెన్ కాస్ట్ బొగ్గు నిక్షేపాలు దగ్గర పడడంతో ఇక్కడ పనిచేసే కొంతమంది కార్మికులను బదిలీలు చేయుచున్నారు నూతన పూసపల్లి ఓసి బొగ్గు తీసే పనులు సింగరేణి ద్వారా తీయాలని కార్మికులను బదిలీలు చేయకుండా ఇక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కోయగూడెం పెట్టీ 3 ప్రైవేటీకరణ కాకుండా సింగరేణి ద్వారా పనులు చేపట్టే విధంగా తమరు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని మరియు స్థానికంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రధానంగా జెకె ఓపెన్ కాస్ట్ కాలపరిమితిని పెంచి కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీలు కాకుండా చూడా లని మరియు ఇల్లందు ఏరియా ప్రధాన హాస్పిటల్ నందు మౌలిక వసతులు కల్పించాలని ఈసీజీ మరియు 2%ఎ వఒశ% నూతన పరికరాలను మరియు అనుభవజ్ఞులైన టెక్నీషియన్నూ ఏర్పాటు చేయాలని మరియు హాస్పిటల్ సిబ్బంది కొరతను నివారించాలని స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని మరియు ఎస్%డ%పీసి, సివిల్, డిపార్ట్మెంట్‌లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మరియు నూతన ఓసి ప్రాజెక్టు ఆర్%ఆర్ ప్యాకేజీ సమస్యను పరిష్కరించి మెరుగైన ప్యాకేజీ ఇప్పించాలని,ఏరియా వర్క్ షాప్ లొ సిబ్బంది కొరత నివారించాలని టెక్నీషియన్లను నియమించాలని, క్లర్క్ స్టాఫ్ కొరత నివారించాలని ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులను భర్తీ చేయాలని వారు కొరినారు కార్యక్రమంలో క్లర్క్ స్టాఫ్ ఏరియా ఇంచార్జి షేక్ ముస్తఫా పాల్గొన్నారు




## బిబత్తుల సోమ్మక్క పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

# జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్



**తొలిసమయం, ఇల్లందు.మే, 13.** ఇల్లందు సీనియర్ పాత్రికేయులు (ప్రజా జ్యోతి) ఇల్లందు ఆర్ సి ఇంచార్జ్ బత్తుల రాధాకృష్ణ అమ్మగారు, బత్తుల సోమ్మక్క గారు నిన్న నైట్ అనారోగ్యంతో మృతి చెందారు. అట్టి విషయాన్ని తెలుసుకొని బత్తుల రాధాకృష్ణ గారి నివాసానికి వెళ్లి బత్తుల సోమ్మక్కగారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించి,నివాళులర్పించినవారు టిబి జీకే ఎస్ నాయకులు, ఎస్ రంగనాథ్,ఇల్లందు పట్టణ నాయకులు మహమ్మద్ అబ్దుల్ జబ్బర్, గిన్నారపు రాజేష్,కాసాని హరి ప్రసాద్ యాదవ్, ఎస్.కె చాంద్ పాషా,పాల్గొన్నారు

# కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరవచ్చును

## నేషనల్ వుమెన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్



**తొలిసమయం, మహబూబాబాద్ మే 13:** కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరవచ్చునని, లక్ష్యంతో చదవాలని ఇంటర్ మీడియేట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్ సన్మానం చేస్తూ మాట్లాడారు. .న్యూవిజన్ కాలేజీ లో విద్యార్థిని, విద్యార్థులు,అత్యున్నత ఫలితాలు సాధించిన బచ్చల కూర బికె వీరయ్య, జ్యోతి, దంపతులకు జన్మించిన అనూష మాలీక, శ్రీనివాసు, జ్యోతి దంపతులకు జన్మించిన పుత్రుడు మని శ్రేయస్సులను ప్రశంశించారు సహకరించిన న్యూ విజన్ స్కూల్ కాలేజీ ప్రిన్సిపల్, కరస్పాండెంట్, ఫ్యాకల్టీకి, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు టీం సభ్యులు కలిసి సన్మానం చేసి అభినందించి మిఠాయి పంచారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, కందికొండ గిరిజరాని, గైడెన్స్ అడ్వైజర్ బికె వీరయ్య, నాగపురి అశ్విని, లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాలొగొన్నారు,

# ఘనంగా ఫాతిమా మాత ఆలయ వార్షికోత్సవం

## చర్చ్ ఫాదర్ సైమాన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిషప్ ఆంటోనీ ప్రిన్స్, కౌన్సిల్ మెంబర్ దిలీప్ రెడ్డి



**తొలిసమయం, కొత్తూరు మే 13** మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమాపూర్ లో చర్చ్ ఫాదర్ సైమాన్ రెడ్డి ఆధ్వర్యంలో ఫాతిమా మాత ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ ఆంటోనీ ప్రిన్స్, కౌన్సిల్ మెంబర్ దిలీప్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి సంవత్సరం ఫాతిమా మాత మహోత్సవం జరుపుకుంటారని, ఈ రోజున, ఫాతిమా మాత తన దర్శనాల ద్వారా అందించిన సందేశాన్ని గుర్తు చేసుకుంటూ, భక్తితో ఈ మహోత్సవాన్ని జరుపుకుం టారన్నారు. ఈ మహోత్సవం క్రీస్తు మతస్తులకు చాలా ముఖ్యమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో మర్రెడ్డి జైపాల్ రెడ్డి, వినయ్ రెడ్డి, చార్లెస్ రెడ్డి, జోసఫ్ రెడ్డి, లౌర్దు రెడ్డి, యాగారెడ్డి, బాల్రెడ్డి, బాల శివ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇన్న రెడ్డి, పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలి

## కొమరారం,బోడు మండలాలు ఏర్పాటు చేయాలి

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి న్యూడెమోక్రసీ వినతి



**తొలిసమయం, ఇల్లందు.మే, 13.** భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను రోళ్లపాడు రిజర్వాయర్ ద్వారా అందించాలని,కొమరారం, బోడు లను మండలాలుగా ప్రకటించాలని, ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం టేకులపల్లి మండలం కోయగూడెంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారికి సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ ఒకసారి మీరు హైదరాబాద్కు వచ్చి కలిస్తే ఎమ్మెల్యే గారి సమక్షంలో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ లీడర్ అనారోగ్యంతో మరణించడంతో సంతాపం తెలిపిన 47 డివిజన్ నాయకులు



**తొలి సమయం వరంగల్ మే 13** ఈరోజు 47 వ డివిజన్ బోడగుట్టకు చెందిన కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయ కుడు గుడిపాటి మల్లయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం తెలిసిన 47 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మల్లయ్య గారి భౌతిక గాయాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీనాయకులు మాట్లాడుతూ మల్లయ్య బోడ గుట్ట ప్రాంతానికి గ్రామ పార్టీ అధ్యక్షునిగా పని చేశారుబోడగుట్ట అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డాడు ఈ విషయాన్ని గుర్తు చేసుకున్నారు అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో 47 డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్ మైసరపు సిరిల్ లారెన్స్ ఇప్ప శ్రీకాంత్ దొంగల కుమార్ తమ్ముడి మధు భూషబాక శ్రీనివాస్ దార్ల రాజ్ కుమార్ శ్రీనివాస్ భద్రయ్య శరత్ తదితరులు సంతాపం తెలిపారు.

# ఈ నెల 14న గ్రేటర్ వరంగల్‌కు విదేశీ సుందరీమణుల రాక



**తొలి సమయం వరంగల్ మే 13**

వేయి స్తంబాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శించనున్న సుందరీమణులువేయిస్తంభాల దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన వరంగల్,హనుమకొండ,జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్వరంగల్: హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన(బుధవారం) వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. 14వ తేదీన హనుమకొండలోని హరిత కాకతీయ చేరుకుని అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసు కున్నారు సుందరిమణులు సంద ర్శించే మూడు చోట్ల ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు.మూడు చోట్ల పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, కమిషనర్ అధికారులకు సూచించారు. హైదరాబాదు నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 4:35 గంటల హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు చేరుకుంటారు. హోటల్ హరిత నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40 వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు.అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హోటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అధికారులు, సంభందిత జిల్లా అధికారులు, పర్యాటక, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అడవుల్లో అగ్ని ప్రమాదాలు, నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై రాష్ట్ర అటవీ, పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ

**తొలి సమయం వరంగల్ మే 13**

సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్ లో సమీక్ష రాష్ట్రంలోని వివిధ జోన్ల సీసీఎఫ్ లు, అన్ని జిల్లాల డీఎఫ్ఓలతో మంత్రి సురేఖ వీడియో కాన్ఫరెన్స్రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ఏం పరికరాలు వాడుతున్నారని అధికారులను ఆరా తీసిన మంత్రి సురేఖ ఒకేసారి పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని తెలుసుకున్న మంత్రి ఏ జిల్లాలో ఎక్కువ అగ్నిప్రమాదాలున్నాయి వాటి వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని అడిగిన మంత్రి సురేఖ.కాగా, మంత్రికి వివరించిన వైల్డ్ లైఫ్ బోర్డు ఉన్నతాధికారులువేసవి దృష్ట్యా అడవుల్లో, జూ లలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పన ఉందా అడిగిన మంత్రి.అయితే, ఈ వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి వివరించిన అధికారులునీటి గుంతల్లోకి నీటిని ప్రతిరోజూ ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు తీసుకువస్తున్నట్టు వివరణ.నెహ్రూ జూ పార్కు, వరంగల్ జూ పార్కులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్న మంత్రి సురేఖ. వన్యప్రాణులకు నీటి విషయంలో, ఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించద్దని అధికారులకు మంత్రి సురేఖ ఆదేశంప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్థాలు, పండ్లను(దోసకాయ, పుచ్చకాయ వంటి) వాటికి ఆహారం అందజేయాలని



సూచన.కాగా, ఈ వీడియో కాన్ఫరెన్సు సమావేశంలో పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్ డాక్టర్. సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్( స్కీమ్స్) జవహర్, వైల్డ్ లైఫ్ ఓఎస్డీ శంకరన్, నెహ్రూ జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హీరామత్ తదితరులు పాల్గొన్నారు

## ఈ జీవితం ప్రజాసేవకే అంకితం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**తొలి సమయం వరంగల్ మే 13**

ఈ జీవితం ప్రజా సేవకే అంకితం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు. ఈరోజు వరంగల్ ఓ సిటీలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటి కప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ గారి నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలు ఏ సమస్య ఉన్న పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదిం చవచ్చని వరంగల్ క్యాంప్ కార్యాలయంలో కానీ హనుమకొండ రాంనగర్లో తాను అందుబాటులో లేకుండా తన సిబ్బంది ఎల్లవేళలా ఉంటారని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు .ఏలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతులు ఎల్లవేళలా



అండగా ఉంటారని, కార్యకర్తలను నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు గారు తెలియజేశారు.

## ఎంపీ రవిచంద్ర మాతృమూర్తి వెంకటనర్సమ్మకు ఘన నివాళులు



**తొలి సమయం వరంగల్ మే 13**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాతృమూర్తి వెంకటనర్సమ్మకు తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. వెంకటనర్సమ్మ 11వ వర్థంతి (తద్దినం) సందర్భంగా స్వగ్రామం ఇనుగుర్తిలో మంగళవారం ఆమె కుమారులు కిషన్, దేవేందర్, రవిచంద్ర, వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు చేసి పిండ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వద్దిరాజు సోదరులు తమ తల్లిదండ్రులు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం నెలకొల్పిన స్మృతివనాన్ని సందర్శించి కుటుంబ సభ్యులతో కలిసి వారి విగ్రహాలకు పూలుజల్లి,కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు ,గత స్మృతులను నెమరు వేసుకున్నారు .స్మృతివనాన్ని వద్దిరాజు కమలమ్మ వద్దిరాజు కిషన్-శశిరేఖ,వద్దిరాజు దేవేందర్ -ఇందిర,వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మీ, వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి,వద్దిరాజు మోహన్ -వాసవి,వద్దిరాజు వెంకటేశ్వర్లు(పోలీస్) -పద్మ,వద్దిరాజు శ్రీనివాస్, వద్దిరాజు నాగరాజు, వద్దిరాజు శ్రీనివాస్ (గడ్డి),శీలం సత్యనారాయణ -లక్ష్మి, సంగిశెట్టి సోమయ్య, సంగిశెట్టి శంకర్, సంగిశెట్టి ప్రభాకర్,ఆకుల గాంధీ,ఆకుతోట ఆదినారాయణ ,వనం నాగయ్య తదితరులు సందర్శించి నారాయణ-వెంకట నర్సమ్మ విగ్రహాలకు పూలుజల్లి ఘనంగా నివాళు లర్పించారు. తమ తల్లి తద్దినం (వర్థంతి) సందర్భంగా వద్దిరాజు సోదరులు పలువురు బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు,కొంత నగదు అందజేసి గౌరవించారు,సుమారు 1,000మంది పేదలకు అన్నదానం చేశారు.

### కరుణ పరపతి సంఘం పేరుతో మోసపోయిన సుమారు 500 మంది బాధితులకు అండగా నిలిచిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**తొలి సమయం వరంగల్ మే 13**

గత వారం రోజుల క్రిందట కరుణ పరపతి సంఘం తవటం వెంకటయ్య అనే వ్యక్తి సంఘం పేరు చెప్పి 4 కోట్ల రూపాయలు కాజేసాడు, నేడు బాధితులు మిల్స్ కాలనీ స్టేషన్ ను చేరుకొని సుమారు 500 మంది వారికి న్యాయం చేయాలని కోరినారు, విషయం తెలుసుకున్న ప్రదీప్ రావు గారు మిల్స్ కాలనీ సీఐ గారికి వారి సమస్యను వివరించి,వరంగల్ సిపి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కర్నే రవీందర్, మండల అధ్యక్షుడు బోరిగం నాగరాజు, జిల్లా కౌన్సిల్



మెంబర్ ఆకుతోట రాజు తదితరులు స్థానికులు పాల్గొన్నారు.

## మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళల ఆర్థికాభివృద్ధి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**తొలి సమయం వరంగల్ మే 13**

హనుమకొండ పరకాల నియోజకవర్గంలోని దామెరలో మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా సొసైటీలో పరకాల నియోజకవర్గం లోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముల్కనూర్ సొసైటీ ద్వారా పాడి రంగంలో మహిళలు ఏ విధంగా పురోభివృద్ధి సాధిస్తున్నారనే వివరాలను నిర్వాహకులను ఎమ్మెల్యే, కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను గురించి సొసైటీ నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్లకు వివరించారు.అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ గురించి తెలుపుతూ 6 మండలాలలోని మహిళా రైతులతో డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందుకు గాను 53 కోఆపరేటివ్ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేయనున్న డెయిరీని నిర్వహించే విధంగా పాల డెయిరీని గత కొన్నేళ్లుగా స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా నిర్వహిస్తున్న ముల్కనూరు డెయిరీ ద్వారా శిక్షణ ఇస్తునట్లు పేర్కొన్నారు. త్వరలో దామెర మండలం లో డెయిరీ ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. మహిళా రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పాల డెయిరీ ద్వారా కల్తీ లేని స్వచ్ఛమైన పాలు సరఫరా చేయడం, మహిళలని వ్యాపారరంగం లో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళల ఉపాధి కల్పనకు సాధ్యమవు తుందని తెలిపారు. 6 మండలాలలో పాడిపశువుల సర్వే, పాల దిగుబడుల సర్వే పూర్తయి నట్టు తెలిపారు.ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, ఇతర అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## వక్ఫ్ ఆస్తులను ఆక్రమించే కేంద్ర ప్రభుత్వం కుట్ర

### వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆపడం అత్యవసరం రౌండ్ టేబుల్ సమవేశం



**తొలి సమయం వరంగల్ మే 13**

వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆపడం అత్యవసరం రౌండ్ టేబుల్ సమవేశంలో మెండ్మెంట్ యాక్ట్ ని వ్యతిరేకిస్తూ ఈనెల 18వ తేదీన ఇస్లామియా గ్రౌండ్ వరంగల్ లో ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆధ్వర్యంలో జరగనున్న భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని కోరుతూ ఈ రోజు హనుమకొండ ముస్లిం కమ్యూనిటీ హాల్ లో జరిగిన విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీలు వివిధ సామాజిక సంఘాల రౌండ్ టేబుల్ సన్నాహక సమావేశంలో ప్రసంగిస్తున్న విద్యార్థి నాయకులు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన నిర్వహించాలి అని కోరారు.ఈ నిరసనలో ఇతర రాజకీయ పార్టీలు, మౌలానాలు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తులు అల్లాహ్‌కు చెందినవని, వాటిని అమ్మలేరు లేదా ఎవరికైనా అప్పగించలేరు అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంటులో ఆమోదించినప్పటికీ, దీన్ని వెనక్కి తీసుకునే వరకు చట్టపరమైన పరిమితుల తో ఉండే నిరసనలు కొనసాగుతాయని తెలిపారు.దేశం నలుమూలలా వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా గళమెత్తుతున్నారని చెప్పారు. ముస్లింలు ఇప్పుడు మేలుకోకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితులు మరింత కఠినంగా మారుతాయని హెచ్చరించారు.వక్ఫ్ ఆస్తులపై అల్లాహ్ తప్ప మరెవరికీ హక్కు ఉండదని, ఇవి శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగానే ఉంటాయని తెలిపారు. మసీదులు, సమాధులు, ఖాన్కాలు అన్నీ వక్ఫ్ పరిధిలో ఉంటాయని, ఈ బిల్లుతో ప్రభుత్వం వాటిని అమ్మే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ముస్లిం పర్సనల్ లా బోర్డు,తెలంగాణ మౌలానాల సూచనల మేరకు చట్టపరంగా ముందుకెళ్లాలని ప్రజలకు సూచించారు. ఉద్దేశపూర్వకంగా, చట్టబద్ధంగా, తెలివిగా పోరాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, వివిధ పార్టీ నాయకులు, ఇండియన్ నేషనల్ మూమెంట్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టంవ్యతిరేకంగా ఈ నేల జరిగే భారీ బహిరంగ సభ ఏర్పాటు కోసం



**తొలి సమయం వరంగల్ మే 13**

కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025కు వ్యతిరేకంగా వక్ఫ్ బచావో దస్తూర్ బచావో పేరుతో వరంగల్ లోని ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ లో ఈనెల 18వ తేదీన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యుడు మౌలానా ఫసియుద్దిన్ పిలుపునిచ్చారు. ఈ యొక్క బహిరంగ సభకి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ని మరియు మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖని ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా ఆహ్వానించడం జరిగింది.ఈ బహిరంగ సభకు సంబంధించిన వసతుల కోసం కమిటీ సభ్యులు కొండా మురళీధర్ రావుకి విన్నవించడం జరిగింది. వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కావలసిన వసతులను ఏర్పాటు చేయాలని తెలిపారు.

# మానుకోట ప్రభుత్వ భూముల లూటీకి సహకరించిన

# “ఎమ్మార్వో లు విజయ్ కుమార్, రంజిత్, నాగ భవాని అవినీతి, లంచాలు” వెలికి తీయాలి

**లైన్ క్లియర్ చేసింది రిజిస్ట్రార్ హెచ్ రవి**

వ్యవస్థీకృత నేరాల్లో భాగంగా భూకబ్జాలకు పాల్పడిన భూకబ్జాదారులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ మంత్రి అనుచరుల పేరున పట్టే దారు పాస్ పుస్తకాల జారీ

**కబ్జాకు గురైన భూములు 287, 551,చెరువులు, కుంటలు బై నెంబర్లతో భూ రికార్డులు మార్చారు**

ు-ఏసీబీ,ఇడి సీబీసి ఐడి విచారణ చేయించాలి, మానుకోట అధికారుల అవినీతి, లంచాల గుట్టు రట్టు కావాలి

**మట్టూరి నాగేశ్వర్ రావు సీనియర్ జర్నలిస్ట్, మహబూబాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్**

**“తొలి సమయం, ప్రాధాన ప్రతినిధి మహబూబాబాద్ మే13: మానుకోట ప్రభుత్వ భూములు, గత 10ఏళ్ల బిఆర్ఎస్ పాలన లో ముగ్గురు రెవిన్యూ అధికారులు విజయ్ కుమార్,రంజిత్, నాగ భవాని. గత రిజిస్టార్ హెచ్ రవి దిశా నిర్దేశ్యం లో మానుకోట ప్రభుత్వ భూములను మాజీ ఎమ్మెల్యే,మాజీఎంపీ,మాజీ మంత్రి వారి అనుచరుల పేరిట ప్రభుత్వ భూములు 287,551 సర్వే నంబర్ లకు బై నెంబర్లను వేసి, రెవెన్యూ రికార్డులను మార్చేసి, కబ్జా దారులకు సహకరించారని, కోట్ల అవినీతికి పాల్పడ్డారని వారిపై ఎసిబి, ఇడి, సీబీసి ఐడి చే విచారణ చేపించి అవినీతి లంచాల గుట్టు రట్టు చేపించాలని, జిల్లా కలెక్టర్ కు సీనియర్ జర్నలిస్ట్, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్టూరి నాగేశ్వరావు కంప్లైంట్ చేశారు,ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి”**



2009లో మానుకోట రిజిష్టార్ గా వచ్చిన హెచ్ రవి 2022 వరకు వరకు అనగా 13 సంవత్సరాలు మానికోట జిల్లా లో లాంగ్ స్టాండింగ్ గా ఉన్నారని అన్నారు, ప్రభుత్వ భూములు 551 287 చెరువుల కుంటల ప్రభుత్వ భూములను బై నెంబర్లతో రసీదుకు మసీదు అనే కోడ్ భాషలో వందల కోట్ల రూపాయలను లంచాలు తీసుకున్నాడని, ఆరోపణలు చేశారు, ప్రభుత్వ భూములను అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డాడని ఆరోపణలు చేశారు, ఈ నేపథ్యంలో అప్పుడు ఉన్నటువంటి ముగ్గురు ఎమ్మార్వోలు, విజయ్ కుమార్, రంజిత్, నాగ భవాని 287, 551 ప్రభుత్వ భూములకు బై నెంబర్ లు వేసి, రెవిన్యూ రికార్డులను మార్చారని మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ మాజీ మంత్రి అనుచరుల పేరిట, అక్రమ పట్టేదారు పాసు పుస్తకాలు జారీ చేశారని,

అట్టి ప్రభుత్వభూములను అక్రమార్కుల సొంత భూములుగా మార్చారని, ఆరోపణలు చేశారు హెచ్ రవి రిజిస్టార్ గా 2009 నుండి 2022 వరకు రిజిస్ట్రేషన్లు చేసిన మాన్యువల్ ను డాక్యుమెంట్ ల పై ఏసీబీ తో లేదా ఈ డితో గాని విచారణ చేపిస్తే మానుకోట ప్రభుత్వ భూములు ఎన్ని వందల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయో తెలుస్తోంది అన్నారు విజయ్ కుమార్ అనే ఎమ్మార్వో ఆరు కోట్ల అవినీతికి, రంజిత్ అనే ఎమ్మార్వో 16 కోట్ల అవినీతికి నాగ భవాని అనే ఎమ్మార్వో 16 కోట్ల అవినీతికి పాల్పడి అడ్డు అదుపులేకుండా అధికారులము అనే జ్ఞానం లేకుండా ప్రభుత్వ కుంటల చెరువుల బఫర్ జోన్ భూములకు నాళాలు కట్టించుకుని లంచాలు తీసుకొని పాస్ పుస్తకాలు జారీ చేసి, ప్రభుత్వ భూములను కబ్జాదారులకు కబ్జాలు చేపించారని ఆరోపించారు, మానుకోటలో ప్రభుత్వ భూముల విధ్వంసానికి మహాపాపాని వోడి గట్టిన గత రిజిస్టార్ హెచ్ రవి అక్రమాల అవినీతికి దిశా నిర్దేశం చేశారని అన్నారు. కనుక వీరిపై ఏసీబీ తో కానీ ఈడీ తో కానీ సి బి సి ఐ డి ద్వారా విచారణ చేపిస్తే మానుకోట మొత్తం అవినీతి, లంచాల అధికారుల గుట్టు రట్టు అవుతుందని, ఏసీబీకి ఈడికి సిబిసిఐడి కి ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు కంప్లీట్ చేసారు

# 14మంది నక్సలైట్లు లొంగుబాటు



**చత్తీస్ఘడ్, మే 13**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లా ప్రాంతంలోని దక్షిణ బస్తర్ డివిజన్‌లో చురుకుగా ఉన్న ఐదుగురు మహిళా నక్సలైట్లతో సహా మొత్తం 14 మంది హార్డ్‌కోర్ నక్సలైట్లు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మొత్తం రూ. 16 లక్షల రివార్డును ప్రకటించింది. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం యొక్క “ఛత్తీస్‌గఢ్ నక్సలైట్ సరెండర్ రిహాబిలిటేషన్ పాలసీ” , “నియాదనేల్లనార్” పథకం అంతర్గత ప్రాంతాలలో నిరంతరం కొత్త భద్రతా శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా పోలీసుల ప్రభావం పెరుగుతుండటం ద్వారా లొంగిపోవడం జరిగింది.లొంగిపోయిన వారిలో ఐదుగురు మంది మహిళా నక్సలైట్లకు, ముగ్గురు పురుష నక్సలైట్లకు ఒక్కొక్కరికి 2 లక్షలు రూ. 16 లక్షలు రివార్డ్ ప్రకటిచట మైనది. నక్సలైట్లను లొంగిపోయేలా ప్రోత్సహించడంలో నక్సల్ సెల్, ఇంటెలిజెన్స్ బ్రాంచ్ టీం, డిస్ట్రిక్ట్ ఫోర్స్, మరియు సి ఆర్ పీ ఎఫ్ 02, 74, 131, 151, 217, 223, 226, మరియు 203 కోబ్రా బెటాలియన్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషించారు. లొంగిపోయిన నక్సలైట్ లు నక్సలైట్ సంస్థను విడిచిపెట్టి జన జీవన ప్రవంతిలోకి చేరాలనే లక్ష్యంతో మంగళ వారం జిల్లా సుక్మా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కిరణ్ చవాన్, జిల్లా సుక్మా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ధన్ సింగ్ బిష్ట్, 226 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ కమాండెంట్ శ్రీ బీరేంద్ర కుమార్ ఖంత్వాల్, 226 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ రెండవ కమాండ్ ఆఫీసర్ శ్రీ సురేష్ సింగ్ పాయల్, 217 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ రెండవ కమాండ్ ఆఫీసర్ శ్రీ నిర్సింగ్ మీనా, 131 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ రెండవ కమాండ్ ఆఫీసర్ శ్రీ మౌలి మోహన్ కుమార్, 02 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ రెండవ కమాండ్ ఆఫీసర్ శ్రీ అనామి శరణ్, శ్రీ తేజ్ కుమార్ సింగ్ అసిస్టెంట్ కమాండ్ ఆఫీసర్, 223 బెటాలియన్ సి ఆర్ పీఎఫ్, శ్రీ ఉమేష్ ప్రసాద్ గుప్తా, అదనపు... సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నక్సల్ ఆపరేషన్స్ సుక్మా, శ్రీ మనీష్ రాత్రే, డిప్యూటీ సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ నక్సల్ ఆపరేషన్స్ సుక్మా శ్రీ సురేంద్ర సర్కి, 203 బెటాలియన్ కోబ్రా ముందు ఆయు ధాలు లేకుండా లొంగిపో యారు. లొంగిపోయిన వారిలో నక్సలైట్ కుహరం భీమ తండ్రి దివంగత దేవాను లొంగిపోయేలా ప్రోత్సహిం చడంలో 226 బెటాలి యన్ సి ఆర్పీఎఫ్ , మద్వి మంగాడి తండ్రి దివంగత హింగాను లొంగిపో యేలా ప్రోత్స హించడంలో 131 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ జిల్లా దళం, సోడి కేస తండ్రి భీమాను లొంగిపోయేలా ప్రోత్సహించడంలో 151 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ మద్వి దేవా అలియాస్ పద దేవాను లొంగిపోయేలా ప్రోత్సహించడంలో 203 బెటాలియన్ కోబ్రా, తెలం పోజ్జ తండ్రి గంగాను లొంగిపోయేలా ప్రోత్సహించడంలో 223 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ సోడి సోనా తండ్రి మంగును లొంగిపోయేలా ప్రోత్సహిం చడంలో 02 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ , కుంజం గంగ తండ్రి భీమా మరియు మద్వి మూకా తండ్రి దివంగత భీమాను లొంగిపోయేలా ప్రోత్సహించడంలో 217 బెటాలియన్ సి ఆర్ పీ ఎఫ్ , రవ లఖ్మే భర్త ఆలస్యంగా. దేవాను లొంగిపోయేలా ప్రోత్సహించడంలో 74 బెటాలి యన్ సి ఆర్ పీ ఎఫ్ తెలం హిద్మా తండ్రి గంగాను లొంగిపోయేలా ప్రోత్సహిం చడంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నక్సల్ ఆప్స్ సుక్మా, మద్వి పొజ్జే తండ్రి దివంగత గంగ, పోడియం ఆయాతే తండ్రి దివంగత దేవ గోంగే అలియాస్ సరియామ్ ఆయతా, మడ్కం హుంగి తండ్రి దివంగత మాంగును లొంగిపోయేలా ప్రోత్సహించడంలో 223 బెటాలియన్ సిఆర్పీఎఫ్ జిల్లా దళం మరియు ఇంటెలి జెన్స్ బ్రాంచ్ సిబ్బంది ప్రత్యేక కృషి చేశారు.లొంగిపోయిన నక్సలైట్లం దరికీ ప్రభుత్వ కొత్త పునరావాస విధానం “ఛత్తీస్‌గఢ్ నక్సలైట్ సరెండర్ రిహాబిలిటేషన్ పాలసీ-2025” కింద ఒక్కొక్కరికి 50,000 రూపాయల చొప్పున ప్రోత్సాహకము దుస్తులు అందించబడతాయి ఇతర సౌకర్యాలు అందించబడతాయి.